మనం
కడప | అన్నమయ్య


# సేనా గళం కమిటీ ఏర్పాటు : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



రైల్వేకోడూరు, మే 31, మనం న్యూస్
సామాజిక సామరస్యం, బాధ్యతాయుత రాజకీయాలు, రాజ్యాంగ విలువల పరిరక్షణ ముఖ్యంగా జెన్ జీ యువత ఆశయాలకు అనుగుణంగా గళం వినిపించడమే లక్ష్యంగా 'సేనా గళం' అనే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జనసేన పార్టీ వ్యవస్థాపకులు అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.







# మినరల్ వాటర్‌ప్లాంట్, సిసి రోడ్ల ప్రారంభోత్సవాల్లో తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి






వీరబల్లి మే31(మనం న్యూస్) నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు ప్రారంభించారు. ఆదివారం వీరబల్లె మండలంలో పర్యటిస్తూ గుర్రప్పగారి పల్లె,కొత్తవడ్డీ పల్లె గ్రామాల్లో మినరల్ వాటర్ ప్లాంట్స్‌ను జగన్‌మోహన్‌రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాల్లో త్రాగునీరు అత్యంత ముఖ్యమని, జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటి కొరత ఉందని గుర్తించి ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అనంతరం వీరబల్లె మండలంలో చమర్తివాండ్ల పల్లె,అచ్చిరాజు గారి పల్లె పర్యటిస్తూ 19 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సి.సి రోడ్లను ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భానుగోపాలరాజు, సొసైటీ చైర్మన్ అమరేశ్వర రాజు,మాజీ మండల అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి,మాజీ సొసైటీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, గుర్రప్ప గారి పల్లి గ్రామ అధ్యక్షులు వీరామృత నాయుడు, మండల క్లస్టర్ ఇంచార్జ్ చలపతి,కో కన్వీనర్ రమేష్, మాజీ సర్పంచ్ నాగార్జున చారి,సుబ్బరామరాజు,సాకి రాజు సుధాకర్ రాజు, కొండూరు వాసు దేవరాజు, గంగయ్య, వీర నాగయ్య, రామకృష్ణం రాజు, నాగప్ప నాయుడు, బాలరాజు, వెంకట రమణ, సురేందర్ రాజు, నాగ సుబ్బయ్య నాయుడు, భాస్కర్ రాజు, సిద్దిరాజు, దుర్గం ఆంజనేయులు,మల్లికార్జున సుధాకర్, మట్టి గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మయ్య,వంగిమళ్ళ గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్న మల్లయ్య యాదవ్,సానిపాయ్ రఘునాయుడు, సీతారామిరెడ్డి, తదితర పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణ్‌పై తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

### రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ



సిద్ధవటం, మే 31(మనం న్యూస్) : ప్రముఖ మేధావి ప్రొఫెసర్ నాగేశ్వరరావు వంటి వ్యక్తులు కొందరు నీచ రాజకీయ నాయకుల ప్రభావానికి లోనై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై తప్పుడు ప్రచారాలు చేయడం బాధాకరమని రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ విమర్శించారు. సిద్ధవటంలోని తన నివాసంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ దేశం గర్వించదగ్గ నాయకుడని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు, పారదర్శకత, ప్రజా సేవకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా సమాజ హితం కోసం పనిచేస్తున్న నాయకుడిపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సమంజసం కాదని చెప్పారు. ప్రజల పవన్ కళ్యాణ్ సేవలను ప్రజలు గుర్తించి ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారని, ఇటువంటి విమర్శలు ఆయన ప్రజాదరణను ఏమాత్రం తగ్గించలేవని అతికారి కృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు పుత్తా రామచంద్రయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీలేఖ భర్త జనసేన యువ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, సింగిల్ విండో అధ్యక్షుడు మాడా జయక్రిష్ణ, చేనేత వికాస రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య, నియట్జకవర్గ జనసేననాయకుడు కొరముట్ల హరి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సుధా మురళి, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, అతికారి చిన్న వెంకటయ్య, మునిస్వామి, మాజీ సర్పంచ్ ఓబులయ్య, గంగయ్య, మైనారిటీ నాయకులు గౌస్ బాష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబీ, గంగయ్య, నాగరాజ తదితర కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజా సేవకుడు రాజుకుంట నరసింహకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

### పేరు పేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన రాజుకుంట నరసింహ


చిట్వేలి మే 31 మనం ప్రతినిధి: ప్రజా నాయకుడు, ప్రజల సేవకుడు అనునిత్యం ప్రజల కోసం పరితపించే గొప్ప విలువలు ఉన్న మనిషి, మూడో కంటికి తెలియకుండా ఎంతో మంది పేదవారికి సహాయం చేస్తూ, అండగా నిలుస్తున్న రైల్వేకోడూరు నియోజకవర్గ నాయకులు, చిట్వేలి మండల టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ రాజుకుంట నరసింహ పుట్టినరోజు జూన్ 1వ తేదీ ఉండగా వారి అభిమానులుకు వారం రోజుల క్రితం నుండి పండగ వాతావరణం నెలకొంది వారం రోజుల క్రితం నుండి ఆయనకు పలు గ్రూపుల ద్వారా, సోషల్ మీడియా ద్వారా ఆయనకు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జూన్ 1వ తేదీన ఆయన పుట్టిన రోజు సందర్భంగా పలువురు ప్రజలు, రాజకీయ నాయకులు, అధికారులు, ఆయన అభిమానులు రాజుకుంట నరసింహ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపడానికి ఎదురుచూస్తున్నారు.


# క్రీడలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

### క్రీడాకారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం

### సాఫ్ట్ బాల్ కిట్లను ముక్కా వరలక్ష్మి చేతులమీదుగా పంపిణీ

ఓబులవారిపల్లి, మే 31, మనంన్యూస్: క్రీడలకు క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని, వారికి సంపూర్ణ సహకారాలు అందిస్తామని రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపి పార్టీ ఇంచార్జ్ ,కూడా చైర్మెన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి తెలుగుదేశం నాయకురాలు ముక్కా వరలక్ష్మి తెలియజేశారు. ఆదివారం ఆల్ఫా మెరైన్ అధినేత డి సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ తరుపున సాఫ్ట్బాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ క్రీడాకారులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, కష్టపడి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి లలో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని, అలాగే క్రీడాకారులకు ఎల్లప్పుడూ క్రీడా సామాగ్రిని స్పాన్సర్ చేస్తున్న సుధాకర్ యాదవ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి క్రీడాకారుడు కష్టపడి సాధన చేసి ముందుకు వెళ్లాలని, క్రీడలు ఆడడం వలన క్రీడా స్ఫూర్తితో భవిష్యత్తును ముందుకు తీసుకు వెళ్ళొచ్చని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ రామసుబ్బారెడ్డి, మరియు అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, ఎన్డీఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.





# నైతిక విలువలు, వృత్తి నైపుణ్యాలతోనే జర్నలిజానికి విశ్వసనీయత

### రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్




కడప, మే 31 (మనం న్యూస్) జర్నలిజంలో నైతిక విలువలు, వృత్తి నైపుణ్యం, ఖచ్చితత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించుకోవడం ద్వారానే మీడియా పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతుందని రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కడప జిల్లా గ్రామీణ విలేకరులకు నిర్వహించిన రెండు రోజుల పునశ్చరణ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే విలేకరులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. సమాజంలోని సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేర వేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. మీడియా స్వేచ్ఛ అనేది బాధ్యతతో కూడుకున్నదని, ప్రజాస్వామ్యవ్యవస్థలో జర్నలిస్టులు వాస్తవాధారితవార్తలను మాత్రమే ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. నిర్ధారణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడం వల్ల వ్యక్తులకు, సంస్థలకు, సమాజానికి నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు పత్రికలు కీలక పాత్ర పోషించా యని, అనంతరం ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేర వేయడంలో మీడియా ప్రధాన వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. అయితే కాలక్రమేణా మీడియా రంగంలో పెరిగిన పోటీ, వాణిజ్య ధోరణులు, పక్ష పాత వైఖరులు జర్నలిజం విలువలను దెబ్బతీసే పరిస్థితులను తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో నిష్పాక్షికత, నిజాయితీ, ప్రజాహితం వంటి మూల సూత్రాలను జర్నలిస్టులు మరింత బలంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ప్రభావం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి సమాచారాన్ని వార్తగా పరిగణించకుండా దాని నిజానిజాలను నిర్ధారించిన తర్వాతే ప్రచారం చేయాలని సూచించారు. జర్నలిస్టుల స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి బలం అయినప్పటికీ, ఆ స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వినియోగించా ల్సిన అవసరం ఉందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కడప జిల్లా జర్నలిస్టులు చురుకుగా పాల్గొని వివిధ అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామీణ జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధి కోసం మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం.. రెండు రోజుల పునశ్చరణ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జర్నలిస్టులకు రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ తరపున చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ చేతుల మీదుగా జర్నలిజంపై అవగాహన పెంచే పుస్తకాల బ్యాగు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏడి పద్మజ, ఏపీ యూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర నాయకులు రామసుబ్బారెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు, వీడియో గ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లు తదితర మీడియా రంగ ప్రతినిధులు హాజరయ్యారు.



# పవన్‌కళ్యాణ్‌పై దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## చిట్వేల్‌లో జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర, మాదాసు నరసింహ


చిట్వేలి మే 31 మనం న్యూస్ ప్రతినిధి: పవన్ కళ్యాణ్‌పై కొందరు వ్యక్తులు, రాజకీయ వర్గాలు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న అసత్య ప్రచారాలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. ఆదివారం చిట్వేల్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొందరు రాజకీయ విశ్లేషకులు, నాయకులు మరియు సోషల్ మీడియాలోని పెయిడ్ బ్యాచ్‌లు పవన్‌కళ్యాణ్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, వాటికి ఆధారాలు ఏమిటని జనసైనికులు ప్రశ్నించడంతో ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని, తెలంగాణ వాదం అంటే అభివృద్ధి కోసం పరస్పర సహకారం కావాలని, కానీ కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని అవమానించే చర్యలను తీవ్రంగా ఖండించిన నాగేంద్ర, అది కేవలం ఒక వ్యక్తి చిత్రపటంపై దాడి కాదని, లక్షలాది మంది జనసైనికుల




మనోభావాలను దెబ్బతీసే చర్య అని అన్నారు. అలాంటి చర్యలను ప్రజలు సహించరని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ కొందరు వైసీపీ నేతలు పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా కాపు సామాజిక వర్గాన్ని మాత్రమే పవన్ కళ్యాణ్‌కు పరిమితం చేసే ప్రయత్నాలు సరికావని, ఆయన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు సహా అన్ని వర్గాల ప్రజల నాయకుడిగా ఎదిగారని చెప్పారు. పవన్ కళ్యాణ్ భూముల అంశంపై వస్తున్న ఆరోపణలను కూడా ఆయన ఖండించారు. 2014లో చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై తప్పుడు ప్రచారం జరుగుతోందని, సంబంధిత చట్టాల ప్రకారం రిజిస్ట్రేషన్ పూర్తయిన భూములేనని స్పష్టం చేశారు. నిషేధిత భూముల జాబితాలో పవన్ కళ్యాణ్‌కు చెందిన భూములు లేవని తెలిపారు. పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు, అసత్య ప్రచారాలకు ప్రజలు తగిన సమయంలో సమాధానం చెబుతారని నాగేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, బత్తిన గంగయ్య యాదవ్, మద్దూరి మన్మథ, షేక్ రియాజ్, పెద్దంగారి సాయి, ఆనందలతేజ, కావేరి అవినాష్, మలిశెట్టి రమేష్, మహంకాళి నాగేంద్ర, మాదినేని రాజా, నందు, తేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు మే 31 మనం న్యూస్: విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో తాళ్లమాపురం పంచాయతీ పరిధిలోని ా=ఉ కళాశాల సమీపంలో ఏర్పాటు చేసిన బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఆదివారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను ప్రారంభించారు. కార్యక్రమానికి రాజకీయ, సామాజిక, విద్యా రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు అత్యుత్తమ విద్యను అభ్యసించడం ఎంతో అవసరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా నగరాలకు ఏమాత్రం తీసిపోని విద్యా సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులలో జ్ఞానంతో పాటు నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించే విద్యాసంస్థల అవసరం ప్రస్తుతం మరింత పెరిగిందన్నారు. సీఎం సురేష్ నాయుడు మాట్లాడుతూ బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ సౌత్ హెడ్ సందీప్ మాట్లాడుతూ, విద్యార్థులను కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులుగా కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ఆధునిక బోధనా విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత విద్య, సృజనాత్మకతకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా



బిర్లా ఓపెన్ మైండ్స్ విద్యాసంస్థలు విశిష్ట గుర్తింపు పొందాయని, అదే స్థాయి ప్రమాణాలను తాళ్లమాపురం కేంద్రంలో కూడా అమలు చేస్తామని చెప్పారు. స్కూల్ కరస్పాండెంట్ శ్వేత బసిరెడ్డి మాట్లాడుతూ, స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలను అందించాలనే సంకల్పంతో ఈ విద్యాసంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే విధంగా ప్రత్యేక బోధనా కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణలను అందించనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. హెడ్‌మాస్టర్ సత్యలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల మేధో వికాసంతో పాటు వారి భావోద్వేగ, సామాజిక వికాసంపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఆధునిక తరగతి గదులు, స్మార్ట్ లెర్నింగ్ సదుపాయాలు, క్రీడా వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని వివరించారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లెల లింగారెడ్డి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టీడీపీ మాజీ ఇన్‌చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి మాజీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు మురళీధర్ రెడ్డి, కమాల్ బాష, తలారి పుల్లయ్య, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, నాయకులు శంకరాపురం ప్రసాద్ రెడ్డి, మండ్ల మల్లికార్జున, జనసేన నాయకుడు మంచి శివకుమార్‌తో పాటు స్కూల్ యాజమాన్య సభ్యులు బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వీర కుమార్ రెడ్డి, వీర కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం అనంతరం అతిథులు పాఠశాల భవనం, తరగతి గదులు, విద్యార్థులకు అందుబాటులో ఉంచిన విద్యా సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల యాజమాన్యం కల్పించిన మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలను అభినందిస్తూ, ఈ విద్యాసంస్థ రానున్న రోజుల్లో ప్రాంతీయ విద్యా అభివృద్ధికి ఒక కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో అతిథులను యాజమాన్యం సన్మానించి కృతజ్ఞతలు తెలిపింది.

# గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవాల్లో అన్నదానం ప్రారంభించిన సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి, మే 31(మనం న్యూస్) లిఅన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణానికి సమీపంలోని గాలివీడు రోడ్డులో మాండవ్య నది తీరాన వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం ఘనంగా ప్రారంభమైన తిరుణాల మహోత్సవాల్లో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు

ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ ఆశీర్వాదాలు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మహోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు గారి చొరవతో నిర్మించబడిన ఈ దేవాలయం నేడు భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కాపాడడంలో ఇలాంటి మహోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భక్తుల భారీ సంఖ్యలో పాల్గొన్నారు,బోనాల కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగాయి.





# రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు

## డీఎస్పీ వై. శ్రీనివాసరావు



రైల్వే కోడూరు, మే 31, మనం న్యూస్: రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో 2026 జూన్ 1 వ తేదీ నుండి జూన్ నెల 30వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌కు సంబంధించిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు మరియు ఇతర గుంపులుగా నిర్వహించే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలోని రేణిగుంట, గాజులమండ్యం, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేల్, పుల్లంపేట మరియు పెనగలూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## వైభవంగా సీతారాముల పౌర్ణమి కళ్యాణం




ఒంటిమిట్ట మే 31(మనం న్యూస్) : రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం పౌర్ణమి సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం వైభవంగా జరిగింది. అర్చక స్వాములు శ్రీ సీతారామ ఉత్సవ మూర్తులను నూతన పట్టు వస్త్రాలతో ఆభరణాలతో అలంకరించి కళ్యాణ వేదికపై ఆసీనులను గావించారు. పాంచ రాత్ర ఆగమశాస్త్రం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో ఆలయ స్వస్తి పుణ్యా వచనము విశ్వక్సేన ఆరాధన, కోదండ రామస్వామికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కము,స్వామి అమ్మవార్ల వంశవృక్షాలు, కన్యాదానము, మహా సంకల్పము, చూర్ణిక, ప్రవర, కంకణపూజ కళ్యాణంలోని లగ్నఘట్టం, మహా మాంగల్య పూజ తదితర పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు

## భక్తులతో కిక్కిరిసిన ఒంటిమిట్ట కోదండ రామాలయం



ఒంటిమిట్ట మే31(మనం న్యూస్): రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండరామాలయం ఆదివారం భక్తులతో నిండిపోయింది. వేసవి శెలవులు కావడంతో పలు ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అలాగే ఆలయంలో పౌర్ణమి కళ్యాణం పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కళ్యాణాన్ని తిలకించారు టిటిడి అధికారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదం అందించారు.

## పవిత్ర జలంతో జ్యోతి సిద్దవటేశ్వర స్వామికి అభిషేకం



సిద్దవటం మే 31(మనం న్యూస్) : మానస సరోవరం (కైలాసం) యాత్రను పరమశివుని ఆశీర్వాదంతో దిగ్విజయంగా ముగించికొని ఆ పవిత్ర జలాన్ని తీసుకొని వచ్చి జ్యోతి సిద్దవటశ్వేర స్వామికి అభిషేకం చేసినట్లు పిన్నపురెడ్డి రాజా భార్గవ్ రెడ్డి, జ్యోతి శివారెడ్డి లు తెలిపారు. జ్యోతి సిద్దవటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వారు మాట్లాడుతూ మండలంలోని జ్యోతి గ్రామంలో పెన్నానది ఒడ్డున వెలసిన అత్యంత ప్రాచీన సిద్దవటేశ్వర స్వామికి మానస సరోవరం నుంచి తీసుకొచ్చిన పవిత్ర జలంతో అభిషేకం చేశామన్నారు. అభిషేకంతో పాటుగా స్వామి వారికి ప్రత్యేకంగా అలంకరణ చేసి సహస్రనామ కుంకుమార్చన, పలు అర్చనలు చేయడం జరిగిందన్నారు. సకాలంలో వర్షాలు పడి జ్యోతి గ్రామంలోని రైతులు పండించిన పంటలు చేతికి వచ్చి ఆర్థికంగా ఎదగాలని, ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని జ్యోతి సిద్దవటేశ్వర స్వామిని కోరుకున్నామని వారు తెలిపారు.

